


మాట్లాడుతున్న కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి

# పరిశోధన విద్యార్థులకు నైపుణ్యాలు అవసరం

**భీమారం, జూలై19:** శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధనలు చేసే విద్యారులకు నైపుణ్యాలు అవసరమని కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే అశోక్‌రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఎర్రగట్టుగుట్ట ప్రాంతంలోని కిట్స్ ఇంజినీరంగ్ కాలేజీలో గురువారం మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు కాలేజీ ఓరియంటేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ సదస్సులో అయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులకు నాణ్యమైన, సాంకేతిక విద్యను అందిసున్నామన్నారు. విద్యార్థులు లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని సూచించారు. కిట్స్ అడ్వైజర్ డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ నిరంతరం శ్రమిస్తు అంతర్జాతీయ స్థాయికి విద్యార్థులు ఎదగాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు వెంకటేశ్, రమేశ్‌రెడ్డి, కే శ్రీధర్, సుధీర్‌రెడ్డి, రఘుబాబు, రఘురామ్, నిరంజన్‌రెడ్డి, రామయ్య, శేషగిరిరావు అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వరంగల్
Fri, 20 July 2018
epaper.ntnews.com/c/30486549

# కిట్స్ విద్యార్థులకు ఒరియెంటేషన్ కార్యక్రమం

**నవతెలంగాణ-హాసన్‌పర్తి**

గ్రేటర్ వరంగల్ పరిధి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ప్రవేశాలు పొందిన బీటెక్ విద్యార్థులకు ఒరియెంటేషన్ కార్యక్రమాన్ని గురువారం కళాశాలలోని ఆడిటోరియంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కె. అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. న్యూ ఢిల్లీలోని ఏఐసీపీఈ మార్గదర్శకాల మేరకు నూతనంగా ప్రవేశాలు పొందిన బీటెక్ విద్యార్థులకు జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. 3వారాల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జీవన నైపుణ్యాలతో పాటు సాంకేతిక అంశాలు కళాశాల




**సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అశోక్‌రెడ్డి**

కరిక్యూలమ్, సెలబస్‌ల గురించి వివరించనున్నామని తెలిపారు. విద్యార్థులకు ఒరియెంటేషన్ ప్రొగ్రామ్‌ను ఏర్పాటుచేయడానికి ఏఐసీటీఈ జాతీయ, అంతర్జాతీయ కళాశాలలను సందర్శించి పరిశోధన చేసిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం నుండి విద్యార్థుల్లో నెలకొన్న ఇంటర్, బీటెక్ మధ్య అవధిని తొలగించి సాంకేతిక వారధిని నిర్మించడానికి ఉపయోగపడుతుందన్నారు. కిట్స్ కళాశాలలో చదువుకొని ఉన్నత స్థానాలలో పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు, పారిశ్రామికవేత్తల సూచనలతో నూతన సెలబస్‌ను రూపొందించినట్లు చెప్పారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వై మనోహర్ మాట్లాడుతూ కళాశాలలో 40 లక్షల విలువచేసే జాతీయ, అంతర్జాతీయ పరిశోధన పత్రాలు, పుస్తకాలు, డిజిటల్ లైబ్రరీ, ఆధునిక ల్యాబోరేటరీలను ఏర్పాటుచేశామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ వెంకటేష్, డీన్ అడ్మినిస్ట్రేషన్ పి. రమేష్‌రెడ్డి, ప్రొఫెసర్ శ్రీధర్, సుధీర్‌రెడ్డి, కెవి. రఘుబాబు, పీఆర్‌వో ప్రభాకరచారి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


నవతెలంగాణ Fri, 20 July 2018
epaper.navatelangana.com/c/30487012


# విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలి

**భీమారం, న్యూస్ టుడే:** ఇంజినీరింగ్ విద్యార్థులు తమలో సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకుని భవిష్యత్తులో గొప్ప ఇంజినీర్లుగా రాణించాలని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక్‌రెడ్డి అన్నారు. భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఓరియేంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు సమాజానికి అవసరమయ్యే చక్కని పరిశోధనలు రూపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో నడుచుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. కళాశాల అడ్వయిజర్ డాక్టర్ వై. మనోహర్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు చదువులో ప్రతిభను కనబరిస్తే ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలు వెతుక్కుంటూ వస్తాయన్నారు. గతంలో కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియమకాలతో వేలాది మంది ఇంజినీరింగ్ ఉద్యోగాలు దేశ, విదేశాల్లో ఉన్నతమైన కొలువులు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చక్కని క్రమశిక్షణతో ఎదిగి జీవితంలో రాణించాలన్నారు. డీన్ అకాడమిక్ ప్రొఫెసర్ సి. వెంకటేశ్, డీన్ అడ్మిన్ ప్రొఫెసర్ పి. రమేశ్‌రెడ్డి, డీన్స్ ప్రొఫెసర్ కె. శ్రీధర్, ప్రొఫెసర్ ఎల్. సుధీర్‌రెడ్డి, ప్రొఫెసర్ కె. వి. రఘుబాబు పాల్గొన్నారు.




**మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి**

# 'కిట్స్'లో ఓరియంటేషన్ ప్రోగ్రాం

**హసన్‌పర్తి, జూలై 19:** ఎర్రగట్టుగుట్ట వద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఏఐసీటీ న్యూఢిల్లీ వివిధ దేశాలలోని సాంకేతిక కళాశాలలను చూసి పరిశోధనచేసి విద్యార్థులకు జీవన నైపుణ్యాలు నేర్పడానికి ఇలాంటి ప్రోగ్రాంలు నిర్వహించాలని సూచించినట్లు తెలిపారు. ఇంటర్ బీటెక్ కోర్సుకు మధ్యగల అవధిని తొలగించి, సాంకేతిక వారధిని మనసులో నిలపాలన్నారు.

విద్యార్థులకు ఎక్కువ క్రెడిట్‌లను పెట్టి ఒత్తిడికి లోనుకాకుండా ఉండటానికి 160క్రెడిట్లకు తగ్గించినట్లు తెలిపారు. పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణులు, సామాజికవేత్తలు, పూర్వ విద్యార్థులనుంచి ఫీడ్ బ్యాక్ పాజిటీవ్, నెగిటీవ్ అంశాలను తీసుకుని కరికులమ్, సిలబస్‌ను రూపొందించి విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల అడ్వైజర్ వై.మనోహర్, డీన్లు రమేశ్‌రెడ్డి, వెంకటేశ్, శ్రీధర్, ప్రొఫెసర్లు నిరంజన్‌రెడ్డి, రఘుబాబు, శేషగిరిరావు, సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి